

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 18 | ఆగస్టు | 2023 | పేజీలు : 6


## ప్రజలకు పారదర్శకంగా సేవలను అందించాలి : కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**వలిగొండ, ఆగస్టు 17 ,(మనం న్యూస్):** ప్రజలకు పారదర్శకంగా సేవలను అందించాలని వలిగొండ నూతన తహాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. గురువారం వలిగొండ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో హరితహారం లో మొక్కలు నాటే ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం మండలంలోని నాగారం గ్రామంలో గృహలక్ష్మి పథకం దరఖాస్తులను పరిశీలించి అర్హుల ఎంపికలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతారెడ్డి, ఎంఆర్ఐ రాజేశ్వర్, ఆర్ఐ మనోహర్, ఏపీ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## 5కె రన్ ను విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి




**భువనగిరి, ఆగస్టు 17 (మనం న్యూస్):** ఈనెల 19 న ఓటు హక్కు వినియోగం, ఆవశ్యకతపై నిర్వహించే 5కె రన్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన ఎన్నికల విభాగం అధికారులతో మాట్లాడుతూ ఈనెల 19 శనివారం నాడు భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో ఉదయం 6.00 గంటలకు స్వీప్ కార్యక్రమాలలో భాగంగా ఓటరు నమోదు అవశ్యకత, ఓటు హక్కు వినియోగం తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు 5 కే రన్ ఏర్పాటు చేస్తున్నట్లు, ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి పట్టణంలోని జూనియర్ కాలేజీ నుండి రైల్వే స్టేషన్ వరకు తిరిగి జూనియర్ కాలేజీ వరకు, అలాగే ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి ఆలేరు తహసిల్దార్ కార్యాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు తిరిగి తాసిల్దార్ కార్యాలయం వరకు ఉదయం 6.00 గంటలకు 5 కే రన్ ఉంటుందని, 5 కె రన్ లో జిల్లాలోని యువత, అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, అన్ని శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, మెప్మా మహిళా బృందాలు, ఆశా సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు అయి ఉండాలని, అలాగే ఓటు వేసే విధానంపై అవగాహన కలిగి ఉండాలని తెలియచెప్పడమే 5 %ఖ% రన్ ఉద్దేశమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో అమరేందర్, యాదగిరిగుట్ట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, భువనగిరి తాసిల్దార్ అంజిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## లాటరి పద్దతిన కారుణ్య నియామకాలుః కలెక్టర్



**సూర్యాపేట ఆగస్టు 17 మనం ప్రతినిధిః** కారుణ్య నియామకాల్లో విధుల కేటాయింపులను లాటరీ పద్దతిన తీయడం జరిగిందని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొత్తం 34 అభ్యర్థులకు లాటరీ పద్ధతి ద్వారా ఎనుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... వివిధ శాఖలలో ఉద్యోగాలు చేస్తు మృతి చెందిన వారి కుటుంబాలలో అర్హులైన అభ్యర్థులకు పలు శాఖలలో జూనియర్ అసిస్టేంట్, సభార్డినెట్ పోస్టులకు 34 మందిలో 32కి కేటాయింపులు జరిగాయని, 30 మంది జూనియర్ అసిస్టేంట్‌లు, ఇద్దరిని కార్యాలయ సభార్డినేట్‌లుగా ఎంచుకున్నట్లు తెలిపారు. వీరందరికి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నియామక పత్రాలను నేడు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు రెవెన్యూ వెంకట్‌రెడ్డి, లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక, ఆర్‌డిఓ కిరణ్‌కుమార్, జడ్పీసీఈఓ సురేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులుపాల్గోన్నారు.

**విద్యార్థులకు ఉచితంగా గాంధీ సినిమాః కలెక్టర్**

ఈనెల 14 నుండి 24 వరకు జిల్లాలోని సూర్యాపేట అలంకార్, నవ్య, తేజ, కోదాడలో రంగా, శ్రీనివాస, సాయికృష్ణ, శ్రీవెంకటేశ్వర, నేరేడు చర్లలో వెంకట రామ, హుజుర్‌నగర్‌లో శ్రీనివాస, తిరుమలగిరిలో మల్లీశ్వరీ థీయోటర్‌లలో నాలుగోరోజు (గురువారం)న మొత్తం 2922 మంది విద్యార్థులు గాంధీ చిత్రాన్ని వీక్షించారని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గాంధీజీ చిత్రాన్ని ప్రతి ఒక్క విద్యార్థి తప్పకుండా చూడాలని, సాధారణ పౌరులు సైతం వీక్షించవచ్చునని పేర్కోన్నారు.

## హుజూర్‌నగర్‌లో ఐటీఐ కళాశాల ఏర్పాటు

- 5రెగ్యులర్, 17 ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమిస్తూ జీవో విడుదల
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సైదిరెడ్డి



**హుజూర్‌నగర్,ఆగస్టు17,మనంన్యూస్ః** హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఐటీఐ కళాశాల మంజూరుతో పాటు 5రెగ్యులర్, 17 ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమిస్తూ గురువారం ప్రభుత్వం జీవో జారీ చేసింది. హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఐటీఐ కళాశాల పూర్తిస్థాయి సిబ్బందిని నియమిస్తూ జీవో జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రంలోనే ఏకైక గిరిజన బాలుర గురుకుల పాఠశాలను హుజూర్‌నగర్‌కు తీసుకురావడంతో పాటు ఈఎస్ఐ ఆసుపత్రి, పల్లె, బస్తీ దవఖాణాలు, జిల్లా ఆదనపు కోర్టు మంజూరు, 12గురుకుల పాఠశాలలను కళాశాలలుగా ప్రమోట్ చేయించానని తెలిపారు. ఐటీఐ కళాశాల మంజూరు హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు వరం లాంటిదన్నారు. ఐటీఐ కళాశాల, పూర్తిస్థాయి సిబ్బంది మంజూరు కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## ప్రజా ప్రతినిధులకు అధికారులు అందుబాటులో ఉండాలి

**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - జెడ్ పి స్థాయి సంఘాల సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి**




**నల్లగొండ – ఆగస్టు 17 ( మనం ప్రతి నిధి ) :** ప్రజా ప్రతినిధులకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిఅధికారులకు సూచించారు.జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన గురువారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో 1, 2, 4, 7, స్థాయి సంఘ సమావేశములు జరిగాయి. ఈ సందర్భంగా నాంపల్లి జడ్పిటిసి మాట్లాడుతూ మిషన్ భగీరథ వాటర్ ఏ గ్రామాలలో కూడ రావడం లేదని, మోటర్లు ప్రతిసారి రిపేర్ అని చెప్తున్నారని, ఇంట్రా వాళ్ళు పెట్టించుకోవడం లేదని, గ్రామాలలో ఉన్న నీటి ట్యాంక్ లను తరచుగా శుభ్రం చేయాలని పేర్కొన్నారు. మేము ప్రతి సమావేశంలో చెప్పిన కూడ ఎవ్వరు పట్టించుకోవడం లేదని, మిషన్ భగీరథ వాటర్లో బోరు నీళ్ళు కలిసి వస్తున్నాయని, అలా జరుగకుండా చూడాలని, గేటు వాళ్ళు లేక దిగువ ప్రాంతాలలో నీరు ఎక్కువగా వస్తున్నాయని, కొంచెం ఎత్తులో ఉన్న వారికి అసలు రావడం లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంత మంచి కార్యక్రమం పేపడితే ఆఫీసర్లు దానిని ఫెయిల్ చేస్తున్నారని అన్నారు. కరెంట్ సక్రమముగా ఇవ్వడం లేదని, ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదని, టైమ్ ప్రకారము పగలు సమయములో కరెంట్ ఇచ్చే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మనం రైతులకు 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామని చెప్పుకుంటున్నాము. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు మాట్లాడుతూ ఏ సంఘాలైన భర్త చనిపోయినప్పుడు ఖచ్చితముగా వితంతు పెన్షన్ వస్తుందని అన్నారు.మహిళా సంక్షేమము సమావేశంలో 5వ స్థాయి సంఘ చైర్మన్ కంకణాల ప్రవీణ రెడ్డి మాట్లాడుచూ, అంగన్వాడి టీచర్స్, సూపరిఫైబర్స్ అందరూ మంచి సేవలు అందిస్తున్నారని, శిశు విక్రయాలు జరుగకుండా, బాల్య వివాహాలు జరుగకుండా ముందే గుర్తించి ఆపాలని, వివాహ నమోదు చేయించుకునే విధంగా చూడాలని, సర్పంచ్, యం.పి.టి.సి., యం.పి.పి., జడ్పీటిసి సహాకారంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాలని కోరారు.ఈ సమావేశంలో జెడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ కాంతమ్మ, వివిధ మండలాల జడ్పిటిసిలు అధికారులు పాల్గొన్నారు.

# అప్పులు తెచ్చి ఆకలి తీరుస్తున్నాము

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 17 మనం న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేందుకు, వారి ఆకలి తీర్చేందుకు అప్పులు చేసి మరి వండిపెడుతున్నామని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం డీఈఓ కార్యలయంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గత కొన్ని నెలలుగా తమకు రావాల్సిన బిల్లులు ఇవ్వకుండా కార్యాలయం చుట్టు తిప్పుకుంటున్నారని, రూ. లక్షల్లో బిల్లులు ఆగిపోయాయని, ప్రభుత్వం త్వరితగితిన బిల్లులు విడుదల చేయకపోతే తాము మరింత అప్పులపాలైపోవాల్సి వస్తుంద ని వాపోయారు. సర్కార్ ఎన్నో సంక్షేమ పథకాలకు కోట్లు కేటాయిస్తుందని, కానీ పిల్లలకు మధ్యాహ్నభోజనం పథకం కింద ఆకలి తీర్చే తమకు అన్యాయం చేస్తుందని, ఇప్పటికైన పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రాగి జావా వడ్డించాలని వత్తిడి చేస్తున్నారని దీనికి వేరుగా బిల్లు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా తమకు రావాల్సిన బిల్లులను ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉప్పమ్మ, వెంపటి గురూజీ, సైదమ్మ, రామలక్ష్మీ, ఉపేంద్ర, రేణుక, దాసు, భద్రమ్మ, లక్ష్మీ, పి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# వాస్తవాలు గ్రహించి కాంగ్రెస్ గెలిపించాలి: పటేల్

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 17 మనం న్యూస్:** ప్రజలు వాస్తవాలను గ్రహించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలించాలని టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని పట్టణంలోని 16వ వార్డు శ్రీనగర్‌కాలనీలో చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసిఆర్ దళితులు, గిరిజనులు, మైనార్టీలను మభ్యపెడుతున్నాడని, దళితులకు ముఖ్యమంత్రి, మూడెకరాలభూమని అవేవి అమలు చేయకుండా మోసగించాడని, గిరిజనులకు, మైనార్టీలకు రిజర్వేషన్ శాతాన్ని పెంచలేదని గుర్తు చేశారు. ఇచ్చిన ఏ హామీలను పూర్తిస్థాయిలో నేరవేర్చలేదని, ఇప్పుడే ఏమొహం పెట్టుకుని ఓట్లను అడుగుతున్నారని విమర్శించారు. జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి అవినీతికి అంతులేకుండా పోయిందని, గడిచిన తొమ్మిన్నర ఏళ్లలో 500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించడానికి అపసోపాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైన ప్రజలు దృష్టిలో పెట్టుకుని రాబోయే రోజుల్లో హస్తం పార్టీ ఓటు వేసి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గోదాల రంగారెడ్డి, పెద్దిరెడ్డి రాజా, నామా ప్రవీణ్, శనగాని రాంబాబు, వల్దాస్ దేవేందర్, ఫరూక్, రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# కాశయ్య మృతి బాధకరం



**నడిగుడెం ఆగస్టు 17 మనం న్యూస్:**

మండల పరిధిలోని రత్నవరం గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకుడు కాసాని శ్రీను సోదరుడు కాశయ్య మృతి చెందడం ఎంతో బాధకరమని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మార్కెట్ మాజీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. గురువారం మృతుని దశదిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు గొలిశెట్టి శిరీష, ఉమా, ఎంపిపి పండ్ల ప్రశాంతి, బిఆర్ఎస్ నాయకులు వీరబాబు, ప్రభాకర్, నాగమణి, పంతుళ్ల శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నార

# కేబుల్ తీగలను అపహరిస్తున్న వ్యక్తి పట్టుకున్న రైతులు

**ఆత్మకూర్ ఎస్ ఆగస్టు 17 మనం న్యూస్:** మండల పరిధిలోని ఏపూర్, ఆత్మకూర్, ఏనుబాముల గ్రామాలలోని శివారు వ్యవసాయ క్షేత్రాలలో గత కొంత కాలంగా మోటర్ స్టార్టర్‌లు, కాపర్ వైర్‌లను అపహరించబడుతున్నాయి. ఈ నెల 15 మంగళవారం కేబుల్ తీగలను అపహరిస్తున్న వ్యక్తిని గమనించిన కొందరు రైతులు పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. అయితే ఇప్పటి వరకు దొంగతనాలకు పాల్పడిన వారిపై పోలీసులు ఏలాంటి కేసు నమోదు చేయాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. విషయంలోకి వెళితే... గత కొంత కాలంగా మండల పరిధిలోని ఏనుబాముల గ్రామ శివారు ప్రాంతంలో మంగళవారం ఆటోలో వచ్చిన ముగ్గురు దుండగులు రైతుల వ్యవసాయ క్షేత్రంలో మోటర్ స్టార్టర్, కేబుల్ దొంగలిస్తుండగా గమనించిన రైతులు సర్పంచ్ మీరాకు అప్పగించారు. పట్టుబడ్డ దొంగను పోలీసులకు సర్పంచ్ అప్పగించారు. ఇది జరిగి 3 రోజులు కావోస్తున్న పోలీసులు అతనిపై, ఆటోలో పారిపోయిన ఇద్దరిపై ఏలాంటి చర్యల తీసుకోవడంలేదని రైతులు తెలుపుతున్నారు. గత సంవత్సన్నర కాలంగా మండల పరిధిలో ఏలాంటి దొంగతనాలు లేకుండా ప్రశాంతంగా ఉంటున్న నేపథ్యంలో గత వారం రోజులుగా 25 మంది రైతులకు సంబంధించిన మోటర్లు, కాపర్‌వైర్లు మాయం కావడంతో మరోకసారి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏడాదిన్నర క్రితం ఇదేవిధంగా దొంగతనాలకు కేసుకు సంబంధించి కేసును విచారణ చేస్తున్న ఎస్సై లింగయ్యను సస్పెండ్‌కు గురయ్యారని, మండల పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాలు పోలీసులకు కలిసి రావడంలేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



**విచారణ చేపడుతున్నాము: ఎస్సై వెంకట్‌రెడ్డి**

స్టార్టర్ మోటర్‌లు, కాపర్‌వైర్లను చోరీ చేస్తున్న నిందితులను రైతులు పట్టుకుని అప్పగించినట్లు తెలిపారు. దీనిలో పాల్గొన్న మరో ఇద్దరు వ్యక్తుల కోసం గాలింపు చర్యలను చేపట్టామని వెంటనే పరారీలో ఉన్న నిందితులను పట్టుకుని కేసు నమోదు చేస్తామని ఎస్సై పేర్కొన్నారు.

# పెద్ద ఎత్తున జనసమీకరణ చేపట్టాలి: ఎమ్మెల్యే గాదరి



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 17 మనం న్యూస్:** ఈనెల 20 ఆదివారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ సమీపంలో నిర్వహించే ప్రగతి నివేధిక సభకు ముఖ్యమంత్రి కేసిఆర్ హాజరువుతున్నారని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జనసమీకరణను చేపట్టి సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 1, 2, 14, 15 వార్డులలో సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాలలను ప్రారంభించనున్నారని, అనంతరం ప్రగతి నివేధికలో సమావేశంలో ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏ కర్యాన్ని తలపెట్టిన మొదటగా ఈ ప్రాంతం నుండే ప్రారంభిస్తారని, ఎన్నికల సమయం కావడంతో ఈ సభ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, సత్యనారాయణరెడ్డి, రమేష్, అభినయ్, గౌరయ్య, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్‌ను ఎక్కిన వికలాంగుడు

**నడిగుడెం ఆగస్టు 17 మనం న్యూస్:** మండల కేంద్రానికి చెందిన వికలాంగుడు నా భూమిని నాకిప్పించాలంటు గురువారం సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. వివరాల్లోకి వెళితే.... దున్న నాగరాజు వికలాంగుడు గత 20 ఏండ్లుగా చెరువు పక్కన కంప చెట్లు రాళ్లు రప్పలు తొలగించి వందల ట్రక్కులు మర్సను పొయించి, అక్కడి గుంటలను పూడ్చి తన తండ్రి సాగు చేసుకుంటున్న భూమిని రెవెన్యూ సిబ్బంది రికార్డుల నుండి పేరును, ఏలాంటి ఆధారాలు లేకుండా తొలగించారని, తమకు ఏలాంటి ఉపాధిలేకుండా సేధ్యం చేసుకుంటున్న భూమిని కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. సాగు చేసుకుంటే ట్రాక్టర్ డ్రైవర్‌ను బెదిరిస్తున్నారని, ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న స్పందించకపోవడంతో దిక్కు తొచని స్థితిలో సెల్ టవర్‌ను ఎక్కానని పేర్కొన్నారు. వికలాంగుడు టవర్ ఎక్కడంతో స్థానిక ప్రజలు కొంతసేపు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మార్వో నాగేశ్వర్రావు, ఎస్సై ఏడుకొండలు సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడు నాగరాజుతో మాట్లాడి న్యాయం చేస్తామని హమి ఇవ్వడంతో సెల్ టవర్‌ను దిగాడు. దీంతో అక్కడున్నవారంత ఊపిరి పిల్చుకున్నారు.



# ప్రభుత్వ పాఠశాలకు నీటి శుద్ధిజల యంత్రం బహుకరణ



**పెన్‌పహాడ్ ఆగస్టు 17 మనం న్యూస్:** మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బొడ మహేందర్ జ్ఞాపకార్థం తమ తల్లిదండ్రులు, సోదరుడు బోడ నరేందర్ గురువారం ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం నీటి శుద్ధి జల యంత్రంను గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా ప్రధానోపాధ్యాయురాలు బైరెడ్డి వాణి శ్రీకి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... శుభ్రమైన శుద్ధి చేసిన నీరు త్రాగితేనే విద్యార్థుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పేర్కొన్నారు. దాతలు సహకారం అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి పరంధాములు, సత్యనారాయణ, సతీష్, జానయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి

## – రాష్ట్ర రైతుసంఘం నాయకులు దుగ్గి బ్రహ్మం



**హుజూర్‌నగర్,ఆగస్టు17,మనంన్యూస్‌:** సాగర్ ప్రాజెక్ట్‌లో 518అడుగుల నీటిమట్టం ఉందని వెంటనే సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని రాష్ట్ర రైతుసంఘం నాయకులు దుగ్గి బ్రహ్మం అన్నారు. గురువారం పట్టణంలోని పలుప్రాంతాలలో రైతులతో కలిసి నారుమడ్లు , బోర్లు, బావుల క్రింద నాటు వేసిన పొలాలను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎడమ కాలువ పరిధిలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 25వేల ఏకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని, ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు 2,3 గంటలకే అడుగంటి పోతున్నాయన్నారు. సాగర్‌డ్యాంలో 500అడుగుల లోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా గుర్తు చేశారు. రైతులు వర్షాలకై ఆకాశం వైపు, సాగర్ నీటి విడుదల కై ప్రభుత్వం వైపు చూస్తున్నారని, ఈ వారంలో నీటిని విడుదల చేయకుంటే బోర్లు, బావులు పూర్తి అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు రేపాకుల వెంకయ్య, దేవరం పురుషోత్తం రెడ్డి, పుల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, రాజేస్ పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత దాడులు

## – 400కేజీల బెల్లం, 10లీటర్ల నాటుసారా,1కారు స్వాధీనం



**హుజూర్‌నగర్,ఆగస్టు17, మనంన్యూస్‌:** హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది తగిన సమాచారంతో కోదాడ నుండి హుజూర్‌నగర్ వచ్చే మార్గం హుజూర్‌నగర్ శివారు కాలువ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఏపీ 9బీఆర్ 3120 నెంబర్ గల టాటా ఇండిగో కార్‌లో 400కేజీల బెల్లం, 5లీటర్ల సారాను తరలిస్తుండగా కారును అడ్డుగించిగా మాలోత్ నర్సింహ అనే వ్యక్తి కారును వదిలి పారిపోగా అట్టి కారు స్వాధీని చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు. మేళ్ళచెర్వు మండల పరిధిలోని వెల్లటూరు గ్రామానికి చెందిన రౌతు సైదమ్మ తన ఇంటిలో సారా తయారు చేస్తుండగా ఆమె వద్ద నుండి 5లీటర్ల సారా స్వాదీనం చేసుకుని ఆమెను ఆదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

# సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



**పాలకీడు,ఆగస్టు17, మనంన్యూస్‌:** మండల పరిధిలోని బెట్టేతండా, పాడియాతండా గ్రామాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి ఏ సమస్యలు లేకుండా చేస్తామని సర్పంచ్ మాలోత్ మోతిలాల్‌నాయక్ అన్నారు. గురువారం జెడ్పీటీసీ నిధుల నుండి మంజూరైన రూ. 13లక్షల రూపాయలతో సీసీడ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నిధులు మంజూరు చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ దీపికా యుగంధర్ రావు, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు బాలాజీ, బుజ్జి, నాగ్య, నాయకులు హుస్సేన్‌నాయక్, శ్రీనునాయక్, కృష్ణనాయక్, నాని, నాగేందర్, మంగినాయక్ పాల్గొన్నారు.

# వికలాంగుల బస్‌పాస్ మేళా విజయవంతం



**గరిడేపల్లి,ఆగస్టు17,మనంన్యూస్‌:** భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యపేట జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన బస్‌పాస్ మేళా విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ... వికలాంగులకు బాస్‌పాస్ అందజేయడం కోసం మిర్యాలగూడ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన రాయితీల మాదిరిగానే వికలాంగులకు కూడా రవాణా విషయంలో 100శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి ఆధ్వర్యంలో వికలాంగుల వెంట ఉంటూ వికలాంగులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి కృషి చేస్తామన్నారు. బస్‌పాస్ మేళాకి వచ్చిన ఆర్టీసి డ్రైవర్ వెంకట్‌రెడ్డి, కండక్టర్ సోమయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం గంగయ్య, మచ్చ శ్రీను, గొడుగు సైదులు, నారా లక్ష్మీనారాయణ, ప్రధాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి



**హుజూర్‌నగర్,ఆగస్టు17,మనంన్యూస్‌:** కుష్టు వ్యాధి నివారణకు వ్యాధిగ్రస్తుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటి పారా మెడికల్ అధికారి మాతంగి సురేష్ బాబు అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో నిర్వహిస్తున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఇంటింటి సర్వేను పరిశీలించి మాట్లాడుతూ... ఆశాకార్యకర్తలు ఈనెల 31వరకు ఇంటింటికి తిరిగి చర్మంపై స్పర్శ లేని రాగివర్ణపు మచ్చలు వున్నవారిని గుర్తించాలని ఆదేశించారు. ప్రజలు ఆశ కార్యకర్తలకు సహకరించాలని కోరారు. కుష్టు వ్యాధిని సకాలంలో గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, ఆశ కార్యకర్తలు నిర్మల, నాగేంద్ర, ఇందిర పాల్గొన్నారు.

# ఈ నెల 21 నుండి జగద్ధాత్రి దారావాహిక ప్రారంభం




**సూర్యాపేట టౌన్ ఆగస్టు 17 మనం న్యూస్‌:** రెండు తెలుగు రాష్ట్రాలు అభిమానించే జీ తెలుగు లో ఈ నెల 21 నుండి జగద్ధాత్రి కొత్త దారావాహిక ప్రారంభం కానున్నట్లు చానెల్ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ప్రతి రోజు రాత్రి 7:30 గం. లకు ప్రసారం కానుందని, మహిళా సిక్రెట్ ఏజెంట్ ప్రధాన పాత్రతో ఈ సీరియల్ ఆధ్యాంతం ప్రేక్షకులను కట్టిపడే స్తుందని, కుటుంబంలో పెద్ద కుమార్తె కావడంతో బాధ్యతలను సమతుల్యంతో ప్రయాణిస్తుందని, దివ్యాంగుల పాఠశాలను నిర్వహిస్తున్న ఓ స్త్రీగా సమాజంలో అటుపోట్లను సమర్థవంతంగా ఎదుర్కొంటునే అన్యాయం, అక్రమాలను వ్యతిరేకించే మహిళాగా దీప్తి మన్నె పాత్రకు తగిన విధంగా ఒదిగిపోయారని, నూతన నటుడు దర్శ చంద్రప్ప, ప్రీతీ శ్రీనివాస్‌లు కీలక పాత్రలో నటిస్తున్నారని, నటి దీప్తి మన్నె ఈ సీరియల్ ఎప్పుడెప్పుడు వస్తుందాఅని ఎదురుచుస్తున్నాని, ఇందులో నటించడం చాలా ఆనందంగా ఉందని, ప్రేక్షకులు ఈ దారావాహికను చూసి ఆదరించాలని కోరారు.

# ఆర్‌విఎస్‌పి 7వ వార్షికోత్సవం



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 17 మనం న్యూస్‌:** రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్(ఆర్‌విఎస్‌వి) 7వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంఘం జిల్లా అధ్యక్షుడు చామకూరి మహేందర్ జెండాను ఆవిష్కరించి, సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలవమాలవేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... సంఘాన్ని ప్రారంభించి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఏడవ సంవత్సరంలోకి అడుగుపెడుతుందని, గడిచిన ఆరు సంవత్సరాలలో విద్య సమస్యలపై అలుపెరుగని పోరాటాన్ని చేస్తు వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మద్యాహ్న భోజన వసతిని కల్పించాలని, ఉచిత బస్‌పాసులు, ఫీజు రీయించర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు లావురి వాసు, గౌతమ్, శివ, దినేష్, నాగరాజు, పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్ ప్రగతి నివేధిక సభను విజయవంతం చేయాలి



**పెన్‌పహాడ్ ఆగస్టు 17 మనం న్యూస్‌:** ఈ నెల 20 తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే సిఎం ప్రగతి నివేధిక సభను విజయవంతం చేయాలని నకిరేకల్, భువనగిరి ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, ఫైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జానారెడ్డి నగర్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.... మండల వ్యాప్తంగా 14వేల పైచిలుకు తగ్గకుండా ప్రజలు ఈ సభకు తరలిరావాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మండల బిఆర్ఎస్ నాయకులు చూసుకోవాలని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూర్యాపేట జిల్లాను ఏర్పాటు చేశామని, ప్రత్యేక నిధులు కేటాయించి మంత్రి జగదీష్‌రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది బిక్షం, ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేంధర్, నాయకులు అంజయ్య, సీతారాంరెడ్డి, జానకీరాంరెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, స్వర్ణ, వెంకటేశ్వర్లు, రఫీ, రమేష్, నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాల్లో,గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,ఆగష్టు 17 మనం న్యూస్:** కోదాడ పట్టణాని సర్వాంగ సుందరంగా మారుస్తా అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.కోదాడ పట్టణంలోని 18 వార్డులో 15 లక్షల రూపాయలతో చేపడుతున్న బ్రిడ్జి పనులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు.అనంతరం 20 వార్డులో పర్యటించి చేపట్టాల్సిన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల,పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.పట్టణాల్లో,గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా అని ఆయన తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు,రైతు బీమా,24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కోరారు.పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,స్థానిక వార్డు కౌన్సిలర్ లు కర్రి శివ సుబ్బారావు,బెజవాడ శిరీష శ్రవణ్,టౌన్ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు,నాయకులు వెంపటి మధుసూదన్,పుప్పాల వీరబాబు,కాళిదాస్ వెంకటరత్నం,మాధవి,ఉపెందర్,కంబాల రంగా,వెంకటేశ్వర్లు,ఓరుగంటి శ్రీను,మల్లు జగన్నాథరెడ్డి,లలిత కాసర్ల శ్రీను,గోపాల్,ముస్తఫా,20వ వార్డు కాలనీవాసులు అధ్యక్షులు గురవయ్య,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,మని రాము,జగదీశ్వర్ రెడ్డి,రంగారావు,వినయ్,శ్రీధర్ ఏఈలు,డిఇ లు తదితరులు పాల్గొన్నారు.



## ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే



**చింతపల్లి ఆగస్టు 17( మనం న్యూస్):** చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్)లో గురువారం ఆశా కార్యకర్తలు అంటూ వ్యాధులపై ఇంటింటి సర్వే చేపట్టడం జరిగింది. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ సూచనల మేరకు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారికి లెప్రాసి, తదితర వ్యాధులపై క్షేత్రస్థాయిలో సర్వే చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు లావణ్య, సువర్ణ, రాధిక పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

**చందూరు– ఆగస్టు 17( మనం న్యూస్ )** రోడ్డు విస్తరణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే: చండూరు మున్సిపాలిటీ పరిధిలోని చండూరు నుండి మునుగోడు బైపాస్ రోడ్డులో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పర్యవేక్షించారు. ఆయన వెంట కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## తాగునీటి సౌకర్యం కోసం బోరు ఏర్పాటు : ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్



**చింతపల్లి ఆగస్టు 17( మనం న్యూస్):** చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్) ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాగునీటి వసతి సౌకర్యం కోసం గురువారం బోరు ఏర్పాటు చేశారు. మేరకు వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి గ్రామాల్లో ఉండే ప్రజలు తమ వ్యాధుల నివారణ కోసం ఆసుపత్రికి రావడం జరుగుతుందన్నారు. ఆరోగ్య కేంద్రంలో తాగునీటి సౌకర్యం కోసం సొంత నిధులతో బోర్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్నా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కార దిశగా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వంశీకృష్ణ, హెచ్ఈఓ వెంకటాచారి, సూపర్వైజర్ అమృత, మామిడి పరమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మునుకుంట్ల శేఖర్ గౌడ్,మోగుతల మహేష్ గౌడ్, పాలకూర్ల రాజు గౌడ్,తదితరులు పాల్గొన్నారు...

## గృహలక్ష్మి రుణాలు ఐదు లక్షలకు పెంచాలి: ఎంపీపీ భవాని పవన్ కుమార్

**చింతపల్లి ఆగస్టు 17 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి కింద ఇండ్లు నిర్మించుటకు ఐదు లక్షల వరకు పెంచాలని చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ పేర్కొన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రుణాల విషయంలో రాజకీయ జోక్యం లేకుండా క్షేత్రస్థాయిలో పరదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులైన అందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా ఐదు లక్షల రూపాయాలను అందించాలన్నారు. ఇటీవల బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయలు రుణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రుణ సౌకర్యం కేవలం అధికార పార్టీ వారికే మంజూరు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలోని అర్హులైన వారిని గుర్తించి వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో చేరేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తెగిపోయిన బ్రిడ్జిని పునర్ నిర్మించాలి



**గుండాల,** మండల కేంద్రం నుండి నూనె గూడెం గ్రామానికి వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జి వరదల తాకిడితో తెగిపోయి పూర్తిగా ధ్వంసం అయినందున ప్రజలకు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుచున్నందున హై లెవెల్ బ్రిడ్జి నీ ప్రభుత్వం పున ర్ నిర్మించాలంటూ గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ అఖిలపక్ష పార్టీ ఆధ్వర్యంలో బ్రిడ్జిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి షర్ఫుద్దీన్ సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడుతూ నల్గొండ వరంగల్ జిల్లాలకు వారధిగా ఉన్న బ్రిడ్జి గత నాలుగు సంవత్సరాల నుండి వరదల తాకిడికి బ్రిడ్జి దెబ్బ తినడం తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం మళ్లీ వర్షాలకు తెగిపోవడం ఇదే జరుగుతుందని బ్రిడ్జి పైనుండి అనేక గ్రామాలకు ప్రజలు వ్యవసాయ బావుల వద్దకు రైతులు మండల కేంద్రానికి పాఠశాల విద్యార్థులు నిత్యం రాకపోకలు జరుగుచుంటాయని వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి హై లెవెల్ బ్రిడ్జిని పునర్నిర్మించాలంటూ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సుధ గాని రామచంద్రు పొడిచేటి వెంకన్న అన్నపర్తి యాదగిరి మధ్య పురం పరశురాములు ఆవుల మింటూ వనపర్తి భాస్కర్ సాయి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

## ఓగోడు గ్రామంలో ఘనంగా బోనల జాతర



**నకిరేకల్, ఆగస్టు 17,(మనం న్యూస్):** నకిరేకల్ మండలం ఓగోడు గ్రామంలో బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు.గ్రామ ప్రజలు మరియు ఆడపడుచులు ముత్యాలమ్మ తల్లికి బోనలు, నైవేద్యం సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఓగోడు సర్పంచ్ అబ్బవుని విజయలక్ష్మి శ్రీనివాస్,ఎంపీటీసీ లోడే సాగర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు లోడే రమేష్ ,భాష్పాక సతీష్, కోనేటి ఈదయ్య, ఏర్పుల సైదులు,ఆవుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ సెంటర్ గోడపత్రిక ఆవిష్కరణ



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 17 (మనం న్యూస్) :** రెగ్యులర్ గా పాఠశాలలకు కళాశాలలకు వెళ్ళి చదువుకోలేని వారికి టెన్త్, ఓపెన్ ఇంటర్ కోర్సులు చదువుకోడానికి సువర్ణావకాశమని, ఈ అవకాశాన్ని యువతీ, యువకులు ప్రతి ఒక్కరు తప్పక వినియోగించుకోవాలని ఉమ్మడి నల్లగొండ ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ జగదీశ్వర్ వ్యాఖ్యానించారు. ఆత్మకూరు మండలకేంద్రంలోని జి.ప.ఉ.పా.ఆత్మకూరు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ లో తెలంగాణా ఓపెన్ స్కూల్ గోడపత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు టి.గోపాల్ రెడ్డి మరియు ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలి: జ్ఞానేశ్వరి



**చింతపల్లి ఆగస్టు 17( మనం న్యూస్):**

అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి టీచర్లు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటేశ్వర నగర్ (మాల్) రెండవ అంగన్వాడి కేంద్రంలో గురువారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచరు బాదేపల్లి స్వప్న, బక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ విలియం కేరి 262 వ జన్మదిన మహోత్సవం

## - నేటి తరానికి ఆదర్శప్రాయుడు విలియం కేరి- రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య పాస్టర్

**కోదాడ, ఆగష్టు 17 మనం న్యూస్:** స్థానిక నయానగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో క్రిస్టియన్ మిషనరీ సంఘసంస్కర్త డాక్టర్ విలియం కేరి 262వ జన్మదిన మహోత్సవాన్ని రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య పాస్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.డాక్టర్ విలియం కేరి యవ్వనప్రాయంలో ఇంగ్లాండ్ దేశం నుండి క్రైస్తవ మిషనరీ గా ఇండియాలోఅడుగుపెట్టి ఇండియాలోని 42 భాషలను నేర్చుకుని 40 భాషల్లో బైబిల్ ను తర్జుమా చేసి అందరి చేతుల్లో పరిశుద్ధ గ్రంథాన్ని మహా జ్ఞాని దైవదూత విలియం కేరి అని అంతేకాకుండా సతీసహగమనం నిర్మూలన కొరకు డాక్టర్ రాజా రామ్ మోహన్రాయ్ తో కలిసి పనిచేశారు,ఆడపిల్లల స్కూలు స్థాపించి వారికి చదువు ఉండాలని స్కూలులను స్థాపించారు పెన్నులు మొదలగు వాటిని కనుగొని దేశానికి పరిచయం చేశారు. ఇంతటి మహోన్నతమైన వ్యక్తిని జ్ఞాపకం చేసుకోవడం క్రైస్తవులు అదృష్టం అని కొనియాడారు. ఇప్పటికీ శిరంపూర్ లో విలియకేరి స్థాపించిన స్కూలు కళాశాలలో ఎన్నో నిదర్శనంగా మన కనబడుతున్నాయని అన్నారు. నేటి తరానికి వారి రచనలు వారి సమయస్ఫూర్తి సామాజిక సేవ ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యులు వంటేపాక జానకి ఏసయ్య,పాల్ చారి,చిలుకూరు అబ్రహం,ప్రభుదాస్,రిటైర్డ్ టీచర్ సుందర్ రావు,కిరణ్,సునీత,మేరా బి పాల్గొన్నారు.




# చండూరు ఎంపీపీ కి అవిశ్వాసము నుండి ఊరట

**చండూర్-ఆగస్టు- 17 (మనం న్యూస్)** :చండూరు మండల ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ కు అవిశ్వాసం నుంచి ఊరట లభించింది. తనపై అవిశ్వాసం జరపకుండా హైకోర్టు నుండి స్టే తెచ్చుకున్నారు. మండలంలో 11 మంది ఎంపీటీసీలు ఉండగా అందులో ఒకరు మరణించడంతో ఖాళీ ఏర్పడింది. ఆరుగురు పార్టీకి చెందినవారు ముగ్గురు చెందినవారు ఉన్నారు. వీరంతా ఎంపీపీ పై అవిశ్వాసం ప్రకటిస్తూ నలగొండ ఆర్డీఓకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసినదే. హైకోర్టు నుండి స్టే తెచ్చుకోవడంతో అవిశ్వాసం పెట్టే అవకాశం లేకుండా పోయింది.



# మోత్కూరు లోని టేస్టీ కేరళ బేకరీని సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు




**మోత్కూర్ , ఆగష్టు 17 మనం న్యూస్:** కుళ్ళిపోయిన తినుబండారాలను విక్రయిస్తున్న టేస్టీ కేరళ బేకరిని గురువారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పోతాయిగడ్డ సమీపంలో ఉన్న టేస్టీ కేరళ బేకరిలో బూజు పట్టిన బ్రెడ్ కేకులు విక్రయిస్తున్నారని తమ దృష్టికి రావడంతో వెంటనే మున్సిపల్ సిబ్బంది తో టేస్టీ కేరళ బేకరిని పరిశీలించామని బేకరీలో బూజు పట్టిన తినుబండారాలు ఉండడంతో వెంటనే బేకరిని సీజ్ చేసినట్లు తెలిపారు. బేకరీలో అపరిశుభ్రగా ఉందని ప్లాస్టిక్ ఉపయోగిస్తున్నారని, ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని ఎన్నో సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని తెలిపారు. మోత్కూర్ లో పట్టణ కేంద్రంలో కుళ్ళిపోయిన వస్తువులు తిను బండారాలు విక్రయించినట్లయితే షాపు లైసెన్సులు రద్దు చేస్తామని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రావణ్ కుమార్, బి మోహన్, శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలి

**చింతపల్లి, ఆగష్టు 17 మనం న్యూస్:**

బిజెపి ధర్నాలి బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకుచింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం చింతపల్లి మండల తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ ఓట్ల కోసం పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ కట్టిస్తానని మాట ఇచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న ఈ నియోజకవర్గంలో ఒక్క డబల్ బెడ్ రూమ్ కట్ట లేదు ఐదు లక్షల డబల్ బెడ్ రూమ్ ఎటు పోయిందో తెలియదు కొత్తగా మూడు లక్షల గృహలక్ష్మి పేరు చెప్పారు వైన్స్ షాపుల దరఖాస్తు కి 15 రోజులు సమయం ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వం గృహలక్ష్మి దరఖాస్తుకి నాలుగు రోజులు మాత్రమే టైం ఇవ్వడంతో అర్హులైన పేదలు ఇబ్బందులు పడ్డారు కాబట్టి అర్హులైన అందరికీ గృహలక్ష్మి అమలు చేయాలి. ప్రతి పథకానికి రేషన్ కార్డు అడుగుతున్నారు కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చాక కొత్తగా రేషన్ కార్డు మంజూరు చేయకపోవడంతో కొత్తగా ఏర్పడిన కుటుంబాలు రేషన్ కార్డు లేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నాయి కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లిఈ కార్యక్రమంలో కుర్మ పల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్ పోలేపల్లి రాంనగర్ సర్పంచ్ కాసోజు బ్రహ్మచారి కుర్మపల్లి ఎంపిటిసి ఎగిరిశెట్టి అనిత ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి సందపట్ల రాజేష్ మండల ప్రధాన కార్యదర్శిలు కట్ట సైదులు బొడ్డు మహేష్ మండల ఉపాధ్యక్షులు గొట్టే పర్వతాలు క్రాంతి రెడ్డి యువమోర్చా అధ్యక్షులు వనం శేషు, ఓబీసీ మండల అధ్యక్షులు యాచారం గణేష్,బజారు మహేష్,పట్నం మహేందర్,బూతు అధ్యక్షులు రెడ్డగొని శివ,జక్కుల రమేష్,, శిరమోని రాజు దుద్యాల సంతోష్,, మడెం రాజు,జబ్బు మధు,, జబ్బు అంజి, శివర్ల నగేష్, మొగిలమోనీ మల్లేశ్,మోగిలమోనిలి రవి,తదితరులు పాల్గొన్నారు,




# క్రీడలు మానసిక దృఢత్వానికి దోహదపడతాయి

**సూపరింటెంట్ ఇంజనీర్ టి ఆర్ చంద్రమోహన్**

**నల్లగొండ -ఆగస్టు 17 (మనం ప్రతినిధి):** క్రీడలు మానసిక దృఢత్వానికి దోహదపడతాయని ఆపరేషన్ సూపరింటెంట్ ఇంజనీర్ టి ఆర్ చంద్రమోహన్ అన్నారు. గురువారం పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియం లో తెలంగాణ ట్రాన్స్ కో మరియు డిస్కమ్ ఇంటర్ సర్కిల్ హాకీ, చెస్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన క్రీడలను ప్రారంభించారు.స్పోర్ట్స్ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యం లో నిర్వహించే కార్యక్రమంలో హుజూర్నగర్ డిఈ వెంకట కృష్ణయ్య, ఏడీఈ లు, ఏఈలు లు స్పోర్ట్స్ ఆఫీసర్ నీలం జగన్నాథ్, రాజు చిట్యాల, బాలు, అంజల్ రావు, సలీం, వెంకన్న, పాల్గొన్నారు. మొదటి రోజు నిర్వహించిన క్రీడల్లో హాకీ లో కరీంనగర్ విద్యుత్ సౌదా పోటీ పడగా కరీంనగర్ 4- 0 తో గెలుపొందింది నల్లగొండ నిజామాబాద్ పోటీ పడగా నల్గొండ 1 -0 తో గెలుపొందిందని నిజామాబాద్ హైదరాబాద్ సౌత్ పాల్గొనవలసి ఉందని స్పోర్ట్స్ జనరల్ సెక్రటరీ తెలిపారు.



# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 17 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూర్(ఎం) మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్ల యొక్క బదిలీలను, పదోన్నతులను వెంటనే చేపట్టాలనిబీ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, పండిట్ పీఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింపజేయాలని, 317 జీఓ వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు వారి సొంత జిల్లాకు బదిలీ చేయాలని, పిఆర్సి కమీషన్ ను నియమించి, జూలై 2023 నుండి మధ్యంతర భృతి ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఆత్మకూర్(యం) మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దర్శనం వెంకన్న, జూకంటి కరుణాకర్, ఉపాధ్యక్షురాలు సురకంటి అనిత, ఉపాధ్యక్షులు ఎలిమినేటి సోమయ్య, కోశాధికారి దొడ్డి రవి, జోరుక మల్లేశం పాల్గొన్నారు.

# ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్, త్రోబాల్ పోటీలు



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 17 (మనం న్యూస్):**

ఈశా ఫౌండేషన్ వాలంటీర్లు గురువారం ఆత్మకూరు మండలం రావడం జరిగింది. వాలీబాల్ పురుషులకు, త్రో బాల్ మహిళలకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని, పెద్ద వాళ్ళందరూ పాల్గొని గ్రామ పెద్దలు టీముగా ఏర్పడి పోటీల్లో పాల్గొనాలని వివరించడం జరిగింది. పట్టణము నందు 26, 27 తేదీలలో భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో మ్యాచుల పోటీలు జరుగునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశా ఫౌండేషన్ వాలంటీర్లు శ్రీదేవి, వేదిశ్వర్, శిరీష, కృష్ణవేణి, లక్ష్మణ్, సంజయ్ నీడ్, ఎన్జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రం

**గుండాల,** ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు గురువారం రోజున మండలంలోని నూనెగూడెం గ్రామంలో నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాల ప్రజా ప్రతినిధుల పాలనలో తెలంగాణ ప్రాంతం ఎడారిగా ఉండేదని ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ అనతి కాలంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా ఎదిగేలా చేశారని అన్నారు ప్రాజెక్టులు నిర్మించి కాల్వల ద్వారా గ్రామాలలో చెరువులు కుంటలకు సాగునీరు నింపడంతో భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగు విస్తీర్ణం పెరిగిందని అన్నారు రైతులకు రైతు బీమా రైతు బంధు ఉచిత కరెంటు అందిస్తూ రైతు పక్షపాతిగా కెసిఆర్ నిలిచారని కొనియాడారు నేడు తెలంగాణ రైతులు ధాన్యం పంట దిగుబడిలో అగ్రగామిగా నిలిచి దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా సబ్బండ వర్గాల ప్రజలకు



మేలు జరుగుతుందని పల్లెలు పట్టణాలు సుందరంగా మారాయని అందుకు ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ నీ ఆదరించి మరోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ చూడాలనుకుంటున్నారని అన్నారు అనంతరం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన వారు బి ఆర్ ఎస్ పార్టీ లో చేరినారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్ వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ తూణం రమేష్ మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్ సింగల్ విండో వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి వంగాల గ్రామ సర్పంచ్ పాల అబ్బులు ఎండి అన్వర్ ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత



**మోత్కూర్,ఆగస్టు 17 (మనం న్యూస్):**మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఐదో వార్డుకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆకుల యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈసీ మెంబర్ బి.ఆర్.ఎస్ మున్సిపల్ నాయకులు కోక బిక్షం పరామర్శించారు అనంతరం వారి కుటుంబానికి మూడువేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వెంకన్న,ఆకుల పెద్ద రవి,ఆకుల కిష్టయ్య,ఆకుల అంజయ్య,కన్నె వాసు,గిరగాని వెంకన్న,ఆకుల సురేష్,వేముల వెంకన్న ఎరుకల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొంటభాస్కర్ ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘరెడ్డి



**మోత్కూర్, ఆగస్టు 17 (మనం న్యూస్):** జిల్లా 108 సర్వీస్ లో ఉత్తమ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా ప్రశంస పత్రం అందుకున్న తొంట భాస్కర్ ను మోత్కూర్ మున్సిపాలిటీ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేఘరెడ్డి,మున్సిపల్అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, సన్మానించారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మునుముందు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ఇలాంటి ప్రశంస పత్రాలు మరెన్నో తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో మున్సిపాలిటీ ఎస్ఎస్సి సెల్ అధ్యక్షులు చెడిపల్లి రఘుపతి,5వ వార్డు సెల్ అధ్యక్షులు కేసకల్ల రాజు,గుగిల్ల కృష్ణ, గణేష్,కర్ణ,సుక్క నరేందర్ పాల్గొన్నారు.

## ఇందిరానగర్ కాలనీ దళిత యూత్ అధ్యక్షులుగా జంగ సురేష్

**మోత్కూర్, ఆగస్టు 17 (మనం న్యూస్):** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీ దళిత యూత్ కమిటీ ఎన్నిక జరిగింది ఈ సందర్భంగా దళిత అధ్యక్షులుగా జంగ సురేష్ ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులు గడ్డం స్వామి,ప్రధాన కార్యదర్శి దాసరి మచ్చగిరి,కోశాధికారి జిట్ట సాయికుమార్, ప్రచార కార్యదర్శి బచ్చలకూరి సాగర్,ఇట్టి ఎన్నిక గ్రామపెద్దలు,యూత్ సభ్యుల అందరి సమక్షంలో ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో యాదాద్రి డి వి ఎం సి మెంబర్ దాసరి తిరుమలేష్, కందుకూరి మురళి, గడ్డం లక్ష్మయ్య,కందుకూరి లక్ష్మయ్య, జిట్ట సోమయ్య, చిప్పలపల్లి రమేష్,జంగ సైదులు,గడ్డం సోమనర్సయ్య, చెడే మధు,దాసరి శ్రీను,దాసరి నరేష్,దాసరి కనకయ్య, జిట్ట యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## ఓపెన్ టెన్త్ అడ్మిషన్ల గడువు పెంపు



**మోత్కూర్, ఆగస్టు 17 (మనం న్యూస్):**

ఈ నెల 31 తేదీ వరకు ఓపెన్ టెన్త్ అడ్మిషన్లకు గడువు పెంచారని ఓపెన్ టెన్త్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ జగదీశ్ తెలిపారు. గురువారం స్థానిక హైస్కూల్ లో టోస్ గోడ పత్రికను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ, చదువు మధ్యలో ఆపినవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మళ్ళీ ఉన్నత విద్యను అభ్యసించవచ్చని అన్నారు.ఆయన వెంట పాఠశాలప్రధానోపాధ్యాయులఇ. రాంప్రసాద్,ఉపాధ్యాయులు ఉన్నారు.వివరాలకు పాఠశాల అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ ఎండీ. నిజాం సెల్ 9505153211ని సంప్రదించాలని తెలిపారు.

# నకిలీ అధికారిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు..!

### – గత కొన్ని నెలలుగా ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ పేరిట హోటల్ వ్యాపారస్తుల నుంచి అక్రమ వసూళ్ల కు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులో వెల్లడి..!

**మిర్యాలగూడ ఆగస్టు 17 (మనం న్యూస్) :**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొంత కాలంగా ఓ వ్యక్తి జయప్రకాశ్ రెడ్డిగా పరిచయం చేసుకొని నేను ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ ను, పోలీస్ డిపార్ట్మెంట్ పేరిట హోటల్స్, బేకరీలు, ఇతర ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వ్యాపారులకు ఫోన్ చేసి అక్రమ వసూళ్ల కు పాల్పడుతుండడంపై గురువారం జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి జిల్లా పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. జయ ప్రకాష్ రెడ్డి పేరిట 9311679167 నంబర్ నుంచి కాల్స్ చేసి మీ హోటల్ ఫుడ్ లో కల్తీ ఉందని క్వాలిటీ లేదని , పాయిజన్ అయిందని ఇతర ఫిర్యాదులు అందాయని మీరు చలానా చెల్లించకపోతే మీ హోటల్స్ సీజ్ అవుతాయని బెదిరిస్తూ ఆన్ లైన్ ద్వారా డబ్బులను ట్రాన్స్ ఫర్ చేయించుకుంటున్నట్లు బాధితుల ద్వారా తమ దృష్టికి రాగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సూర్యాపేట బాలాజీ హోటల్, మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో సోమనాథ్, నలగొండ, హాలియా ప్రాంతంలోని టిఫిన్ సెంటర్ల వ్యాపారులను బెదిరించి వారి నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడ్డట్లు తెలిపారు. సదరు నకిలీ అధికారి బాధితులకు ఫోన్ చేసిన ఆడియో, ట్రాన్స్ ఫర్ చేయించుకున్న ఆన్ లైన్ పే డీటైల్స్ ఉన్నట్లు చెప్పారు.

**అధికారులు, ఆకతాయిలు..**

**హోటల్, స్వీట్లు, మిక్చర్ వ్యాపారులను బెదిరించి డబ్బులు దండుకుంటుండ్రు..!**

మిర్యాలగూడ పట్టణంలో హోటల్స్, స్వీట్ల మేకింగ్, బేకరి, ఫాస్ట్ ఫుడ్, ఇతర ఆహార పదార్థాలు, నూనె మిల్లుల యూనిట్లు, మిక్చర్, చెకొడీలు తయారీ వ్యాపారం భారీగా కొనసాగుతోంది. అయితే తరచూ జిల్లాతో పాటు మిర్యాలగూడ లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు తనిఖీలను చేపడుతున్నారు. క్వాలిటీ లేని హోటల్స్,



స్వీట్స్, బేకరి ల ఓనర్లకు నోటీసులను ఇస్తూ కస్టమర్లకు క్వాలిటీ ఫుడ్ ను అందేల చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. అయితే ఇదే ఆసరాగా చేసుకుంటున్న కొందరూ తాము ఫుడ్ కమిషన్ ఆఫీసర్లు గా, వివిధ రకాల పేర్లతో ఫుడ్ క్వాలిటీ, లైసెన్స్ లేదని వ్యాపారులను బెదిరించి డబ్బులను దండుకోవటం ఆనవాయితీగా మారింది. తాజాగా జయ ప్రకాష్ రెడ్డి పేరిట మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోనీ సోమనాథ్ హోటల్ వ్యాపారి నుంచి రూ. 14, 300 గూగుల్ పే చేయించుకున్నది తెలిసిందే. సుమారు రెండు నెలల క్రితం పట్టణంలోని తాళ్లగడ్డ, చైతన్య నగర్, కుండల బజార్, కూరగాయల మార్కెట్ ప్రాంతంలోని స్వీట్లు, మిక్చర్ ఇతర ఆహార పదార్థాల విక్రయ దుకాణాలకు వెళ్లి మీరు రీయూస్ ఆయిల్, హానికర రంగులు వాడుతున్నారని కొందరూ బెదిరింపులకు దిగి డబ్బులు దండుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే వీరిని ఫుడ్ కమిషన్ అధికారులమని బెదిరించారా లేక ఆకతాయిల అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ఇటీవల కొందరూ వ్యాపారులను బెదిరించగా వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమై వెనకడుగు వేసినట్లు సమాచారం. అయితే పోలీస్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు వ్యాపారులతో మీటింగ్ లను ఏర్పాటు బెదిరింపులకు పాల్పడే వారిపై వ్యాపారులే ముందుకు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా భరోసా ఇవ్వాలని పలువురు కోరుతున్నారు

## మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందచేసిన సిలివేరు ప్రభాకర్



**నకిరేకల్,ఆగస్టు 17,(మనం న్యూస్):** ఈరోజు హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర కమీషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గారికి మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని మోమోరండం సమర్పించడం జరిగింది. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు మాద నరసింహారావు, గద్ద సమ్మయ్య, నాయిని సతీష్, మహేందర్, మల్లేషం, జనగాం ప్రసాద్, జానీ, నేరేడుచర్ల శ్రీనయ్య పాల్గొన్నారు.

## రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

### – మున్సిపల్ కమిషనర్ కె.వి రమణాచారి



**నల్గొండ – నల్గొండ 17( మనం ప్రతి నిధి ) :**

పట్టణంలోని 20వ వార్డు పెద్ద బండలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ల ను మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణాచారి ఆదేశించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ 20వ వార్డులో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులను శానిటేషన్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కలిగించారు.